
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
నిజామాబాద్ జిల్లా వార్తలు
5
శనివారం 11 అక్టోబరు 2025





సీడ్ మక్క.. లాభాలు పక్కా!

- విత్తనోత్పత్తికి రైతుల ఆసక్తి
- ముందస్తుగా వ్యాపారులతో రైతుల ఒప్పందాలు
- క్వింటా రూ.3,700 నుంచి రూ.3,800
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

డొంకేశ్వర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సీడ్ మక్కకు మంచి ధర ఉండడంతో యాసంగి సీజన్‌లో రైతులు ఎక్కువగా సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. మండలంలో 13 గ్రామాల్లో సీడ్ మక్క సుమారు 1800 వందల ఎకరాల వరకు సాగు చేసేందుకు ముందుస్తుగా వ్యాపారులతో రైతులు రూ.3,700 ధర నుంచి రూ.3,800 వరకు ఒక్కో గ్రామంలో ఒక్కో రేటుతో ఒప్పందాలు చేసుకున్నారు. లోకల్ మక్కతో పోల్చితే సీడ్ మక్కకు రేటు ఎక్కువ శ్రమ కూడా తక్కువగా ఉంటుందని బుట్టతో వ్యాపారులు కొనుగోలు చేయడం వల్ల పని భారం తగ్గుతుందని సీడ్ మక్క వైపే మొగ్గు చూపుతున్నారు. రైతులు సాగు చేసే సీడ్ పంటనే మళ్లీ తర్వాత పంటకు వ్యాపారులు విత్తనాలు తయారు చేసి రైతులకు అందిస్తారు. 22 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వ్యాపారులతో ఒప్పంద పత్రాలు రాసుకున్నారు. కానీ అంతకు మించి 35 క్వింటా 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు అంటున్నారు. లోకల్ మక్కను ఒక్క ఎకరం సాగు చేసిన రైతుకు లక్ష ఆదాయం వస్తే, సీడ్ మక్క సాగుచేసిన రైతుకు 1,30,000 వరకు ఆదాయం వస్తుందని రైతులు అంటున్నారు. దీంతో రైతులు సీడ్ మక్క వైపే ఆసక్తి చూపుతున్నారు. విత్తనాలను వ్యాపారులే సరఫరా చేసి పంటను వాళ్లే కొనుగోలు చేసేలా రైతులతో ఒప్పందం చేసుకుంటారు. ఒకవేళ పంట వ్యాపారులు రాసి ఇచ్చిన ఒప్పందం ప్రకారం దిగుబడి రాకపోతే సీడ్ విత్తనాలు ఇచ్చిన వ్యాపారి రైతుకు డబ్బులు చెల్లించాల్సిందిగా ఒప్పందం రాసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం నిర్ణయించిన దిగుబడి ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి రాకపోతే వ్యాపారి 25 క్వింటాళ్ల దిగుబడి డబ్బులు రైతులకు చెల్లించాలి. ఒక్కవేల దిగుబడి అదనంగా వస్తే అదనంగా చెల్లించాలని ఒప్పందం.

ఈ సారి మక్క సాగు పెంచాను..

: మిట్టపల్లి, మల్లారెడ్డి, డొంకేశ్వర్



సీడ్ కంపెనీ మక్కా పంటకు మంచి ధర నిర్ణయించారు. గతంలో కంటే కొంత ఎక్కువ ధర నిర్ణయించడంతో రైతులు ఉత్సాహంగానే పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. గత ఏడాది రెండు ఎకరాలు సాగు చేశాను. ఈ సారి ఏడు ఎకరాల వరకు ఈ సాగు చేస్తా.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ 7

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి
- పోలీసుల భారీ బందోబస్తు
- స్వాగతం పలికిన కలెక్టర్, సీపీ
- రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీజేపీ ఎమ్మెల్యేలు
- ఆర్‌వోబీకి నిధులు, రైతులను ఆదుకోవాలని వినతి



లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం



నగరంలో సీఎం అరగంటే..

హడావిడిగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

నిజామాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన అరగంటలోనే ముగిసింది. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ ఇటీవల కన్నుమూయగా ఆమె దశదినకర్మను శుక్రవారం నగర శివారులోని భూంరెడ్డి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో కలెక్టరేట్‌లోని హెలిపాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి వాహనాలలో దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు. మధ్యాహ్నం 1.05 గంటలకు నగరానికి వచ్చిన సీఎం కేవలం అరగంట పాటే నగరంలో ఉన్నారు. 1.45 గంటలకు తిరుగు ప్రయాణం అయ్యారు. ఆరు నిమిషాలు మాత్రమే ఫంక్షన్ హాల్‌లో ఉన్నారు. భూపతిరెడ్డి తల్లి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన వెళ్లిపోయారు. ఆయన వెంట పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, సీఎం సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బోధన్ ఎమ్మెల్యే



భూపతిరెడ్డితో మాట్లాడుతున్న సీఎం, పీసీసీ చీఫ్

సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు ఈరవత్రి అనిల్, మానాల మోహన్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్ ఉన్నారు.

స్వాగతం పలికిన జిల్లా అధికారులు..

నగరానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య కలెక్టరేట్‌లో హెలీపాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలికారు. సీఎంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హెలీకాప్టర్‌లో వచ్చారు. ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, అంకిత్, ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎంకు స్వాగతం పలికారు. రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, రాంభూపాల్, జావీద్ అక్రమ్, రత్నాకర్, ప్రమోద్ సీఎంకు స్వాగతం పలికారు.

పోలీసుల భారీ బందోబస్తు..

సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సీపీ సాయిచైతన్య పర్యవేక్షించారు. సుమారు 600 మందితో సీఎం పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై స్టే వచ్చిన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులు, జిల్లా సమస్యలపై విన్నవించేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నించడంతో పోలీసులు అరెస్టు చేశారు.



ఆర్‌వోబీ పనులపై సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ ఎమ్మెల్యేలు

బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ఆర్‌వోబీ పనులు పూర్తి చేయాలని సీఎంకు వినతి

సుభాష్‌నగర్: జిల్లాలోని ఆర్‌వోబీ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయిని అడ్డుకోవాలని యత్నించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు బీజేపీ నాయకులను కార్యాలయం వద్దే అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి కలెక్టర్‌కు ప్రజాసమస్యలపై వినతిపత్రం ఇచ్చేలా చొరవ చూపాలని ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ ఒకే చెప్పడంతో అధ్యక్షుడు దినేష్ కులాచారితో పాటు ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త, పైడి రాకేష్‌రెడ్డి కలెక్టరేట్‌కు వెళ్లి వినతి పత్రం అందించారు. అంతకుముందు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి మాట్లాడుతూ.. ఆర్‌వోబీ పనులు మొదలై సంవత్సరాలు గడుస్తున్నా పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. బైపాస్ రోడ్ నుంచి ముఖ్యమంత్రి రావాల్సి ఉండగా రోడ్డు బాగా లేదని ఇటువైపు రాలేదని విమర్శించారు. ఇప్పటికే చాలాసార్లు ఎంపీ అర్వింద్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆర్‌వోబీపై వినతిపత్రాలు అందజేశారని గుర్తుచేశారు.



రెడ్డి జాగృతి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ నాయకులు

రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం

సుభాష్‌నగర్ : 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో కేసు వేసి స్టే తెప్పించినందుకు నిరసనగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కేంద్రంలోని తిలక్‌గార్డెన్ వద్ద రెడ్డి జాగృతి దిష్టిబొమ్మను దహనం చేసి రెడ్డి జాగృతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, బీసీ సంక్షేమ సంఘం

మిగతా 8వ పేజీలో...



నేనే రాజు.. నేనే మంత్రి!

నిజామాబాద్ మార్కెట్ కమిటీలో ఏకపక్ష నిర్ణయాలు

తెలంగాణలోనే అతిపెద్దదైన నిజామాబాద్ మార్కెట్ కమిటీలో వన్‌మెన్ షో నడుస్తోంది. ఏడాది క్రితం ఏర్పాటైన పాలకవర్గంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్, 12 మంది డైరెక్టర్లు ఉండగా ఇప్పటి వరకు ఏరోజు కూడా పాలకవర్గానికి సమాచారం లేకుండానే పనులన్నీ జరిగిపోతున్నాయి. మార్కెట్ కమిటీతో పాటు గాంధీగంజ్‌లో వివిధ అభివృద్ధి పనులకు రూ.97.45 లక్షల ఆమోదం తెలుపుతూ ప్రొసిడింగ్ ఉత్తర్వులు రాగా వాటికి సంబంధించిన పనుల సమాచారం పాలకవర్గానికి తెలియకపోవడం మార్కెట్ కమిటీలో ఓ కీలక నేత ఏకపక్ష నిర్ణయాలకు అద్దం పడుతోంది.

- వైస్‌చైర్మన్, డైరెక్టర్లకు విలువ లేదు
- అక్కడంతా వన్‌మెన్ షో
- చైర్మన్ చాంబర్ మరమ్మతుల ఖర్చు రూ.10లక్షలు
- రాజీనామాకు సిద్ధమైన డైరెక్టర్లు

నిజామాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ మార్కెట్ కమిటీలో వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను చిన్నచూపు చూడటంతో వారంతా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మార్కెట్ కమిటీలో కీలకనేత



మరమ్మతు చేసిన చైర్మన్ చాంబర్

తరచూ వైస్ చైర్మన్‌ను 'నువ్వు కూడా ఒక డైరెక్టర్‌వే.. వైస్ చైర్మన్‌కు ప్రత్యేక అధికారాలు ఏమీ ఉండవు..' అని కరాఖండీగా చెప్పినట్లు సమాచారం.

మిగతా 8వ పేజీలో...

దుబాయ్ ఎయిర్‌పోర్టులో నగర వాసి ఆపస్మారకస్థితి

బంజారాహిల్స్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ మహబూబ్‌బాగ్‌కు చెందిన గల్ఫ్ కార్మికుడు సయ్యద్ బాబా (38) దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో ఆపస్మారక స్థితిలో కుప్పకూలిన సంఘటన కలకలం రేపింది. ముంబయి నుంచి సౌదీ అరేబియాలోని అభా నగరానికి వెళ్తుండగా మార్గమధ్యంలో దుబాయ్‌లో విరామ సమయంలో ఈ ఘటన జరిగింది. వెంటనే స్పందించిన ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ఆయనను రషీద్ హాస్పిటల్‌కు తరలించి మానవత్వం చాటుకున్నారు. ప్రస్తుతం సయ్యద్ బాబా దుబాయ్ రషీద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం అందించి ఇండియాకు తిరిగీ రప్పించాలని ఆయన భార్య సమీనా

మిగతా 8వ పేజీలో...



చికిత్స పొందుతున్న సయ్యద్ బాబా



పాలనలో.. పరుగులు

- కొత్త జిల్లాల ఏర్పాటుతో అన్నింటా ప్రగతి
- చేరువైన పాలన, పెరిగిన పారదర్శకత
- అభివృద్ధి వికేంద్రీకరణతో ప్రజలకు సౌకర్యాలు
- నేటికి కొత్త జిల్లాలు ఏర్పడి తొమ్మిదేళ్లు

ఇందూర్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో నూతన జిల్లాల ఏర్పాటు ఒక ముఖ్యమైన మైలురాయి. 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాత నిజామాబాద్ జిల్లా నుంచి కమారెడ్డి జిల్లా విడిపోయింది. ఆ నిర్ణయం రాజకీయంగా, పరిపాలనా దృష్ట్యా ప్రజల జీవన విధానంలో మార్పు ను తీసుకొచ్చింది.

అన్ని రంగాల్లో పురోగతి..


రైతు బంధు, రైతు బీమా, పంట కొనుగోలు కేంద్రాల లాంటి కార్యక్రమాల్లో జిల్లా స్థాయి సిబ్బంది పెరగడంతో రైతులకు సులభతరం అయింది. పాత జిల్లా పరిమితిలో విస్తారమైన వ్యవసాయ భూమి ఉండటం వల్ల అభివృద్ధి సమానంగా జరగలేదు. ఇప్పుడు చిన్న జిల్లాలుగా విడగొట్టడంతో ప్రతి మండలంలో అన్ని కార్యాలయాలు ఏర్పాటయి వేగవంతమైన సేవలు అందు తున్నాయి.

అభివృద్ధి వికేంద్రీకరణ..

జిల్లా విభజనతో అభివృద్ధి వికేంద్రీకరణ జరిగి ఒకే కేంద్రంలో కాకుండా రెండు వైపులా విస్తరించింది. నిజామాబాద్‌లో మౌలిక సదుపాయాలపై దృష్టి పెరిగి, ఎయిర్‌పోర్టు, రైల్వే ఓవర్‌బ్రిడ్జీలు, మున్సిపల్ అభివృద్ధి పనులు వేగం అందుకున్నాయి. ఇదే సమయంలో కామారెడ్డి వైపు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, గోడౌన్‌లు, పంట ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పడ్డాయి. నిజామాబాద్ పాత జిల్లా విడిపోయినా, ప్రగతి పనులు మాత్రం రెట్టింపు వేగంతో జరుగుతున్నాయి.

నూతన జిల్లాల ఏర్పాటుతో రెండు జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఆస్పత్రులు, గవర్నమెంట్

మిగతా 8వ పేజీలో...



హస్తానికి జవసత్వాలు

- త్వరలో జిల్లా కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడు
- సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి అధిష్ఠానం కసరత్తు
- జిల్లాకు ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ నియామకం
- రేపు జిల్లాకు రానున్న పరిశీలకుడు
- ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి పెట్టింది. జిల్లా, నగర అధ్యక్షులను నియమించేందుకు అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. కొత్త సారథులతో పాటు కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు హైకమాండ్ కర్నాటక ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్‌ను జిల్లా పరిశీలకుడిగా నియమించింది. ఇటీవల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కోసం అవగాహన కార్యక్రమాన్ని ఢిల్లీలో నిర్వహించారు. ఏఐసీసీ పరిశీలకుడు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక నాయకుల అభిప్రాయాలను సేకరించనున్నారు. వారి నివేదిక ఆధారంగా టీపీసీసీ నాయకులను సంప్రదించి డీసీసీ అధ్యక్షులను ప్రకటించనున్నారు.

నిజామాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): డీసీసీ అధ్యక్ష నియామకానికి సంబంధించి మే నెలలో కాంగ్రెస్ గ్రామ స్థాయి, మండల స్థాయి నాయకులతో నియోజకవర్గాల స్థాయిలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నారు. తాజాగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకానికి ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో నియామకాలు జరుగనున్నాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇంచార్జిగా బూత్‌స్థాయి కార్యకర్త నుంచి మండలస్థాయి నాయకుల వరకు గతంలో అభిప్రాయాలు తీసుకున్నారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో నియామక ప్రక్రియ వాయిదా పడింది. మళ్లీ కోర్టు స్థానిక ఎన్నికలకు స్టే ఇవ్వడంతో మళ్లీ డీసీసీల నియామకానికి పార్టీ పచ్చజెండా ఊపింది. ఏఐసీసీ పరిశీలకుడు ఆదివారం నుంచి వారం రోజుల పాటు క్షేత్రస్థాయిలో

మిగతా 8వ పేజీలో...

లింగ నిర్ధారణ పరీక్షలు చేయొద్దు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

బోధన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎవరు కూడా లింగ నిర్ధారణ పరీక్షలు చేయవద్దని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుపవద్దని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలో డివిజన్ స్థాయి ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యుల వివరాలు ప్రభుత్వానికి అందించాలన్నారు. ఒక వేళ ఏ కారణం చేత డాక్టర్‌గా మారిన తెలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజశ్రీ

యజేయాలన్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు పర్సెంటేజీలు ఇవ్వడం, వారు రిఫర్ చేసినట్లయితే స్కానింగ్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సమత, సూపర్‌వైజర్ నిర్మల పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఆర్టీసీ బస్సుపై మద్యంసీసాతో దాడి

ఆలూర్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఆర్టీసీ బస్సుపై యువకుడు దాడి చేసిన ఘటన మండల కేంద్రంలో వెలుగుచూసింది. ప్రయాణికుల కథనం ప్రకారం.. గురువారం రాత్రి 8 గంటల సమయంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఆర్టీసీ బస్సు నందిపేట్ వెళ్తుండగా స్థానిక యువకుడు బంజ జాన్ బీరు సీసాతో బస్సుపై విరుచుకుపడ్డాడు. బస్సు ముందు భాగంలో హెడ్‌లైట్ ధ్వంసమవ్వగా, డ్రైవర్ సీటు పక్కనున్న గాజు కూడా పగిలిపోయింది. ఆ సమయంలో బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సదరు వ్యక్తి ఆకస్మికంగా రోడ్డు మధ్యకు వచ్చి అకారణంగా బస్సుపై దాడి చేసి, ప్యాంటు విప్పి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. సమాచారం అందుకున్న ఆర్మూర్ పోలీస్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు సర్దిచెప్పి ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు.

దొంగసొత్తు కొనుగోలు.. నిందితుడికి జైలు

కామారెడ్డిటౌన్,అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):దొంగసొత్తును కొనుగోలుచేసిన నిందితుడికి న్యాయమూర్తి 6నెలల జైలుశిక్షతో పాటు రూ.3వేల జరిమానాను విధించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర శుక్రవారం తెలిపారు. 2020 జులై 17న బిచ్కుందకు చెందిన ఈడెం పోచవ్వ తన ఇంటి నుంచి జాకెట్ పీసులు కొనేందుకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి బ్యాంకులో పింఛన్ డబ్బులు వచ్చాయని, ఆమెను పక్కకు తీసుకెళ్లి మెడలోని తులం బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. విచారణలో పెద్ద ఎడ్గి గ్రామానికి చెందిన వాగ్మారే దిగంబర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. అతడిని విచారించగా అదే గ్రామానికి చెందిన సుబ్బుర్‌వార్ తుకారంనకు అమ్మినట్లు చెప్పాడు. ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా విచారణ కొనసాగిందన్నారు. ఇందులో దిగంబర్ మృతిచెందగా.. బంగారం కొనుగోలుచేసిన లక్ష్మణ్‌కు బిచ్కుంద జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వినీల్‌కుమార్ జైలుశిక్ష, జరిమానా విధించారన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవీపేట,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచలో గురువారం రాత్రి తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిందని ఎస్సై తిరుపతి తెలిపారు. గ్రామానికి చెందిన బేగరి జ్యోతి జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తుందని, నైట్ డ్యూటీ కోసం గురువారం సాయంత్రం వెళ్లి శుక్రవారం ఉదయం ఇంటికి చేరుకోగా.. ఇంటి తాళం పగులగొట్టి ఉందని పేర్కొన్నారు. దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని తులంన్నర బంగారు ఆభరణాలు, 48వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

స్నేహితులను కలిసేందుకు రైలెక్కారు..

- అదృశ్యమైన బాలికల కథ సుఖాంతం
- సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ట్రాకింగ్
- ముగ్గురు విద్యార్థినులను తల్లిదండ్రులకు అప్పగింత

నిజామాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ఎస్సీ హాస్టల్ నుంచి అదృశ్యమైన ముగ్గురు బాలికల కథ సుఖాంతమైంది. విద్యార్థినులు బుధవారం ఉదయం 5.15 నిమిషాలకు నిజామాబాద్ రైల్వేస్టేషన్ నుంచి నాందేడ్ వెళుతున్న రైలు ఎక్కారు. నాందేడ్ వెళ్లిన తరువాత పోలీసులు బాలికల వద్ద ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా ట్రాక్ చేయడంతో భయపడి హైదరాబాద్ వైపు వెళ్తున్న మరో రైలు ఎక్కారు. 9వ తరగతి చదువుతున్న బాలిక నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో దిగిపోగా మిగతా ఇద్దరు అదే ట్రైన్‌లో హైదరాబాద్ వెళ్లారు. నిజామాబాద్‌లో దిగిన బాలిక తెలిపిన వివరాల మేరకు నగరంలోని 2వ టౌన్ పోలీసులు హైదరాబాద్ జగద్గిరి గుట్ట పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడి పోలీసులు ఇద్దరు బాలికలను సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నారు. బుధవారం ముగ్గురు బాలికలు అదృశ్యమైన విషయాన్ని గురువారం హాస్టల్ వార్డెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు మూడు ఐడీ పార్టీ బృందాలను ఏర్పాటు చేసి బాలికల కోసం గాలింపు చేపట్టారు. వారి సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేయగా మొదట ముగ్గురు నాందేడ్‌కు, తర్వాత హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు గుర్తించారు. 10వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు స్నేహితులను కలిసేందుకు హైదరాబాద్ వెళ్లినట్లు తెలిపారు. ఇద్దరిని హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు తీసుకువచ్చి బాలికల తల్లిదండ్రులకు అప్పగించారు.

అంకాపూర్‌ను సందర్శించిన విద్యార్థులు


పంటను పరిశీలిస్తున్న విద్యార్థులు

ఆర్మూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అంకాపూర్‌ను శుక్రవారం జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు, శాస్త్రవేత్తలు సందర్శించారు. పసుపు, కూరగాయ పంటలు, విత్తన ప్లాంట్లను వారు పరిశీలించారు. పంటల దిగుబడులు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యం, పంటల సాగులో అవలంబిస్తున్న పద్ధతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, జయంత్, శ్రావణ్, శ్రీకాంత్, రంజిత్, కేకే భాజన్న, నర్సారెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపిక


ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ముప్కాల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాల్కొండ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అండర్14 కబడ్డీ బాలికల జట్టును ఎంపిక చేసినట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈ నెల నిర్వహించే జిల్లా క్రీడాపోటీల్లో విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రశాంత్, క్రీడల అధికారి రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాష్ట్ర అసోయేషన్ అధ్యక్షుడు సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు మద్దతు ఇవ్వనందుకే ఆరోపణలు

కోటగిరి,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌లో జడ్పీటీసీ స్థానం ఆశించిన వ్యక్తికి మద్దతు ఇవ్వనందుకు బోనస్ కాజేశామంటూ బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటమని మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్ విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బోగస్ పేర్లతో బోనస్ పొందినట్లు బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించడాన్ని ఖండించారు. తమ ఉమ్మడి కుటుంబానికి 34 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. తాను సాగు చేసిన పంటకే బోనస్ పొందామన్నారు. ఓ పాఠశాలకు చెందిన యాజమాని రాజకీయాల్లోకి రావడాన్ని తాము స్వాగతించామన్నారు. లబ్ధి కోసం బీఆర్‌ఎస్‌లో చేరిన ఆయన తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎజాజ్‌ఖాన్, గంగాధర్, ఇస్మాయిల్ ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బోధన్,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, బోధన్ మార్కెట్ కమిటీలో 13.10లక్షల వ్యయంతో ప్యాడి డ్రైయర్ కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో తెచ్చామని చైర్మన్ శంకర్ తెలిపారు. ప్యాడి డ్రైయర్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వసంత్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ శరత్, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, భూమయ్య, గంగారెడ్డి, పీఏసీఎస్ కార్యదర్శి ఉమాకాంత్‌లతో రైతులు పాల్గొన్నారు.

ఇందూరు.. బాలికల బంధువు

- ఆడపిల్లలకు ప్రత్యేక వేదికగా నిలుస్తున్న జిల్లా
- ముందున్న మరిన్ని సవాళ్లు
- నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం

బోధన్, అక్టోబరు10, ఆంధ్రజ్యోతి: బాలికలు నేడు కేవలం కుటుంబ గౌరవమే కాదు సమాజ మార్పునకు మార్గదర్శకులు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విద్య, సామాజిక రంగాలలో బాలికల ఆత్మ విశ్వాసం కొత్త దారులు వేస్తుంది. బాలిక బలమైతే భవిష్యత్ వెలుగుతుంది అనే సందేశం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రతి మనసులో ప్రతిధ్వనించాలి.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న జరుపుకునే అంతర్జాతీయ బాలిక దినోత్సవం, సమాజంలో బాలికల స్థానం, భద్రత, విద్య, ఆరోగ్యం, స్వీయ అభివృద్ధిపై చైతన్యాన్ని పెంపొందించే ప్రత్యేక దినం. నిజామాబాద్ జిల్లాలో ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలు, స్త్రీ సంఘాలు, బాలికల హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాలపై చర్చలకు వేదిక అవుతున్నాయి.

విద్యలో ముందంజలో..

జిల్లాలో విద్య రంగంలో బాలికలు ప్రగతిని సాధిస్తున్నారు. ప్రభుత్వ గిరిజన, మోడల్, కస్తూర్బా పాఠశాలల్లో 80శాతం మేర బాలికలు ఉన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లోనూ బాలికలే మెజారిటీగా టాపర్లు కావడం గర్వకారణం. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీంగల్, మాక్లూర్ ప్రాంతాలలో ప్రభుత్వ కాలేజీలు బాలికల ఉన్నత విద్యకు బలమైన పునాది వేస్తున్నాయని స్పష్టమవుతోంది.


కేజీబీవీలో చదువుకుంటున్న విద్యార్థినులు

స్వయం సహాయక బృందాలతో..

జిల్లా, గ్రామీణ ప్రాంతాలలో మహిళ సాకీ సంఘాలు, స్వయం సహాయక బృందాలు బాలికలకు నైపుణ్యం గురించి శిక్షణను ఇస్తున్నాయి. కుట్టు, కంప్యూటర్, బ్యూటీ పార్లర్, ఆర్గానిక్ ఉత్పత్తుల తయారీ వంటి కోర్సులు, బాలికల ఆర్థిక స్వాలంబనకు మార్గం చూపుతున్నాయి.

సమాన హక్కులు, సురక్షిత వాతావరణం

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇటీవల బాలిక బలమైన సమాజానికి దారి పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల స్థాయిలో బాలికల కోసం ప్రత్యేక సెల్ఫ్ డిఫెన్స్, ట్రైనింగ్, సైబర్ భద్రత, వర్క్ షాప్‌లు, మెంటల్ హెల్త్, కౌన్సిలింగ్ సెషన్‌లు నిర్వహిస్తున్నారు.

ఇంకా ముందున్న సవాళ్లు..

విద్య, ఉపాధి రంగాలలో పురోగతి ఉన్నప్పటికీ బాలికలపై వివక్ష, బాల్య వివాహాలు, భద్రత సమస్యలు పూర్తిగా తొలగలేదని అధికారులు అంగీకరిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అమ్మాయిలకుచదువు ఎందుకు అనే పాత అభిప్రాయాలు కొనసాగుతున్నాయి. జిల్లా బాలల సంక్షేమ విభాగం గణాంకాల ప్రకారం గత ఏడాది 12 బాల్య వివాహాలను నిలిపివేశారు.

తెగిన రోడ్డుకు మరమ్మతులు


పనులు చేయిస్తున్న అధికారులు, నాయకులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భీమ్‌గల్,అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భీమ్‌గల్, బడాభీమ్‌గల్ మధ్య తెగిపోయిన రోడ్డుకు అధికారులు మరమ్మతులు ప్రారంభించారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'దెబ్బ తిన్న రోడ్లకు మోక్షం ఎప్పుడో' అనే కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు భీమ్‌గల్, బడాభీమ్‌గల్ గ్రామాల మధ్య గల ఈ ప్రధాన రహదారి తెగిపోవడంతో.. రాకపోకలు స్తంభించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుకు మరమ్మ తులు చేపట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బొదిరె స్వామి, జేజే నర్సయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, నాయకులు లక్ష్మణ్, సురేందర్, మహేష్, సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు మోహన్, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో లాభం


పోతంగల్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్త విజయ్‌కుమార్

కోటగిరి,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): పోతంగల్ రైతువేదికలో శుక్రవారం వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త విజయ్ కుమార్ మాట్లాడుతూ.. డ్రమ్‌సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి, పొడి పద్ధతిలో నీటి యాజమాన్యం వంటి వాటి ప్రయోజనాలను వివరించారు. ఆధునిక పద్ధతులు అవలంబిస్తే పెట్టుబడి భారం తగ్గడంతో పాటు కూలీల ఖర్చు రూ.8 వేల వరకు ఆదా అవుతుందన్నారు. సాగు సమయం ఆదా కావడంతో పాటు నీటి వినియోగం నియంత్రణలో ఉంటుందన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. మెట్టు, దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే సమయం ఆదా కావడంతో చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి నిశిత, ఏఈవో సుప్రియ, రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు గణేష్, సాగర్, ప్రశాంత్, అరుణ్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర పాఠశాలల క్రీడాపోటీలు


కబడ్డీలో మొదటి బహుమతి అందుకుంటున్న అంబం(ఆర్) విద్యార్థులు

రుద్రూరు,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రూరు బాలుర పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. అండర్-17 బాలుర విభాగంలో ఖోఖో పోటీల్లో రుద్రూరు జడ్పీహెచ్‌ఎస్(బాలుర) జట్టు విజేతగా నిలవగా.. అంబం(ఆర్) మోడల్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. బాలికల విభాగంలో రుద్రూర్ కేజీబీవీ జట్టు విజేతగా.. అంబం(ఆర్) మోడల్ స్కూల్ రెండో సానంలో నిలిచింది. వాలీబాల్ అండర్-17 విభాగంలో రుద్రూర్ జడ్పీహెచ్‌ఎస్(బాలుర), సులేమాన్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్ (ఉర్దూ మీడియం) జట్లు వరుసగా మొదటి రెండు స్థానాలు కైవసం చేసుకున్నాయి. అండర్-14 బాలుర విభాగంలో రుద్రూర్ పాఠశాల విజేతగా.. రాయకూర్ ఎంపీయూపీఎస్ రెండో స్థానంలో నిలిచింది. ఖోఖోలో రుద్రూర్ జడ్పీహెచ్‌ఎస్ మొదటి బహుమతి, రాయకూర్ ఎంపీయూపీఎస్ విద్యార్థులు రెండో బహుమతి సాధించాయి. బాలికల విభాగంలో రుద్రూర్ కేజీబీవీ విజేతగా.. అంబం మోడల్ పాఠశాల రన్నర‌ప్‌గా, అండర్-17 బాలుర కబడ్డీలో అంబం మోడల్ స్కూల్ మొదటి బహుమతి, సులేమాన్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ మీడియం రెండో బహుమతి సాధించాయి. బాలికల విభాగంలో అంబం మోడల్ పాఠశాల, సులేమాన్ జడ్పీహెచ్‌ఎస్ రెండో స్థానంలో, అండర్-14 కబడ్డీ బాలుర ంలో అంబం మోడల్ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి, రుద్రూర్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు రెండవ బహుమతి సాధించారు. బాలికల విభాగంలో రుద్రూర్ కేజీబీవీ విద్యార్థినులు మొదటి బహుమతి, రుద్రూర్ జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులు రెండవ బహుమతి సాధించారు. గెలుపొందిన ఆయా జట్లకు మెమొంటోలు అందజేశారు.

మున్సిపల్ కమిషనర్ పర్యటన

బోధన్,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 22, 23, 24, 34 తదితర వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ శుక్రవారం శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శానిటేషన్ కార్మికులకు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధే లక్ష్యంగా అన్ని వార్డులను శుభ్రంగా ఉండేలా చూడాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గణేష్ తదితరులున్నారు.

ట్రస్మా జిల్లాధ్యక్షుడు సుందర్‌కు సన్మానం

ఆర్మూర్ , అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పోలపల్లి సుందర్‌ను శుక్రవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఆర్మూర్‌లోని శ్రీభాషిత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సుందర్‌కు సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాస్మా వేదికగా జిల్లా స్థాయిలో విద్యప్రమాణ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీఆర్, హరీష్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే


కేటీఆర్, హరీష్‌రావుతో మాజీ ఎమ్మెల్యే షకీల్

బోధన్,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ శుక్రవారం హైదరాబాద్‌లో మాజీమంత్రి కేటీఆర్‌తో పాటు మాజీమంత్రి హరీష్ రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. దుబాయ్‌లో ఉన్న షకీల్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌కు వచ్చి మాజీమంత్రి కేటీఆర్, హరీష్‌రావులను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయంగా చర్చించినట్లు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శుక్రవారం ఆయన బోధన్‌కు చేరుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించనున్నారు. ఆయన వెంట నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి అయేషా ఫాతిమా తదితరులున్నారు.

బీసీలకు కాంగ్రెస్ మోసం


ఏర్గట్లలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఏర్గట్ల, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్‌ల పేరుతో కాంగ్రెస్, బీజేపీ న్యాయస్థానాలపై నెపం పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజాపూర్ణానందం అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్‌ల పెంపు అంశంలో తెలివిగా తప్పించుకోవడానికి మేము రిజర్వేషన్‌లు పెంచాం, కానీ కోర్టు అడ్డుపడిందని బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. గవర్నర్‌తో అమలు చేయించకుండా బీజేపీ అడ్డుపడటం బీసీల పట్ల ఉన్న కపట ప్రేమను గమనిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మధుసుధన్, నర్సయ్య, చిన్న నర్సయ్య, జైనోద్దీన్, లింబాద్రి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీసీలకు సముచిత న్యాయం చేయాలి

మోస్రా,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. రిజర్వేషన్ పేరుతో బీసీలకు అన్యాయం చేశారని ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీకాంత్, హన్మాగౌడ్ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం


మాట్లాడుతున్న మాల మహానాడు సభ్యులు

ఆలూర్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు మండల అధ్యక్షుడు క్రాంతి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని శ్రీరామ గార్డెన్‌లో ఈనెల 12వ తేదీన ఆదివారం జరగనున్న సమావేశంలో ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్లలో మాలవర్గం ఎదుర్కొంటున్న అన్యాయాలు వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి, వరద్దన్నపేట్ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజ్ హాజరుకానున్నారని వివరించారు. గ్రూప్1లో ఉద్యోగాలు సాధించిన మాలవర్గానికి చెందిన అభ్యర్థులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఉదయ్, చిట్టిబాబు, శోభన్, శ్రీనివాస్, గంగాధర్, నజన్ ఉన్నారు.

నేడు పలు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎడపల్లి, అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నందుకు పలు గ్రామాల్లో శనివారం కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడపల్లి ఏడీఈ ప్రభాకర్ తెలిపారు. బోధన్ రూరల్‌లో ఊట్‌పల్లి, ఎరాజ్‌పల్లి, ఎడపల్లి, రెంజల్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు కరెంటు ఉండదని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నవీపేట మండలంలో..

నవీపేట,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్, నవీపేట 33/11 సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జన్నేపల్లి, కమలాపూర్ 33/11 సబ్‌స్టేషన్‌ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు సబ్ స్టేషన్‌ల మరమ్మతులో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీఆర్‌ఎస్‌దే విజయం

వర్ని, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా బీఆర్‌ఎస్‌దే విజయమని ఎంపీటీసీ ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం పాతవర్నిలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. అభ్యర్థి ఎవరైనా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు భద్రప్ప, గంగప్పా, నాగభూషణం, వీరయ్య, శ్రీనివాస్, రాచప్ప, నాగప్ప, సుభాష్, అశోక్, లక్ష్మయ్య, గోపాల్, శ్రావన్, సచిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయికి ఎంపిక

ఆర్మూర్,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి అండర్ 14 కబడ్డీ, అండర్ 17 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల పట్టణంలోని బాలుర ఉన్నతపాఠశాలలో జరిగిన ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన రాహుల్, ప్రేమ్ లాల్, ఆర్తీ కుమార్, నితున్, హనీష్ తేజ, సుజాత జోనల్‌స్థాయిపోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 13న నిజామాబాద్‌లో జరుగనున్న పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కన్వీనర్ లక్ష్మీనర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్, గోపిరెడ్డి, గంగాధర్, నిఖిత అభినందించారు.

కఠినంగా శిక్షించాలి

ఏర్గట్ల, అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నించిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ మాల యువజన సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు, న్యాయశాఖలు దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. న్యాయవాది సీజేఐపై దాడి హేయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజేశ్వర్, దిబ్బ సుదర్శన్, రాజేష్ రక్షక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కావాలి..

- ఇన్‌స్ట్రక్టర్ నియామకాల్లో పేరు తొలగింపు
- మండల కేంద్రంలో శిరీష ఆందోళన


మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నిరసన తెలుపుతున్న శిరీష, కుటుంబీకులు

ఎడపల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధనకు ప్రభుత్వం చేపట్టిన ఇన్‌స్ట్రక్టర్ నియామకాల్లో తన పేరు మొదటి జాబితాలో వచ్చినా.. రెండో జాబితాలో లేకపోవడంపై ఓ యువతి శుక్రవారం ఎడపల్లి ఎంఈఓ కార్యాలయం ముందు నిరసనకు దిగింది. తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తనకు న్యాయం కావాలంటూ ఎంఈఓకు వినతిపత్రం అందజేసింది. వివరాల్లోకి వెలితే.. మండలంలోని రాణాకలాన్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధనకు ప్రభుత్వం ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగానికి దరఖాస్తులను ఆహ్వానించగా.. ఇంటర్, డిగ్రీ, డీఎడ్, టెట్ అర్హతలున్న శిరీష దరఖాస్తు చేసుకుంది. అర్హతలను పరిశీలించిన అధికారులు ఆమె పేరును మొదటి జాబితాలో పొందుపర్చి జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించారు. మరుసటి రోజు శిరీష పేరును తొలగించి అదే గ్రామానికి చెందిన వేరే మహిళ పేరును పొందుపర్చి ఆమెకు ఉత్తర్వులు అందించారు. విషయం తెలుసుకున్న శిరీష తన కుటుంబ సభ్యులతో కలిసి మొదటి జాబితా నుంచి తన పేరు ఎందుకు తొలగించారు, దానికి గల కారణాలను తెలుసుకుందామని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లగా అక్కడ వారు మండల విద్యాశాఖ కార్యాలయం నుంచి రెండో వ్యక్తి పేరు పంపడం జరిగిందని, అందుకు ఆమెకు ఆర్డర్స్ ఇచ్చామని తెలిపారన్నారు. ఇదే విషయాన్ని ఎడపల్లి విద్యాశాఖ అధికారిని అడగగా.. మొదట అన్ని అర్హతలు ఉన్న శిరీష పేరును పంపానని, తరువాత డీఈఓ కార్యాయలంలో అమ్మ ఆదర్శ కమిటీ వారు గ్రామానికి చెందిన మహిళ 10 ఏళ్లపాటు ఉచితంగా విద్యాబోధన చేసిందని ఆమెకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తును డీఈఓ కార్యాలయం నుంచి తన కార్యాలయానికి పంపారని తెలిపారు. అదే విషయం తాను రాసి పంపి పోస్టు మెన్‌గా ఉన్నానే తప్ప అందులో నా తప్పేమి లేదని మండల విద్యాశాఖ అధికారి శివ లింగాలప్ప తెలిపారన్నారు. అన్ని అర్హతలున్నా తన పేరును తొలగించి ఇంకొకరి పేరు చేర్చి తనకు కావాలనే అన్యాయం చేశారని, తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని శిరీష అన్నారు.

ఎమ్మెల్యే సాబ్ జర దేఖో: సీపీఎం


రోడ్డుపై నిరసన తెలుపుతున్న దృశ్యం

మోస్రా,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్-బాన్సువాడ ప్రధాన రహదారి గోవూర్ నుంచి మోస్రా వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో గుంతలు దుమ్ముతో వాహనదారులు తిప్పలు పడుతున్నారని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మోస్రా వద్ద ఎమ్మెల్యే కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిరసనగా ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మేకల మల్లేష్, స్థానికులు గంగాప్రసాద్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డితో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడటౌన్ , అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తల్లి లక్ష్మీనరసమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ , మంత్రులు , ఎమ్మెల్యేలు విచ్చేశారు. మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రితో కలిసి లక్ష్మీనరసమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఘనంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలు



సమాచార హక్కు చట్టం జాతీయ వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో శుక్ర వారం సమాచార హక్కు చట్టం 2025, 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స.హ. చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎంఏ సలీం ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక డీఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కేక్ కట్ చేసి పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ 12 అక్టోబరు 2025లో అమలైన ఈ చట్టం ప్రజలకు ఒక వజ్రాయుధంలా ఉపయోగపడుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు ప్రభుత్వం 20వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టం బోర్డులో ఉన్నాయని వీటి పై ప్రజా సమాచార అధికారి పేర్లు కూడా ఉన్నాయని. కావాల్సినవారు చార్జి షీట్, ఎఫ్ ఐఆర్, వివరాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు దీపక్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో కార్తీక మాసం పూజలు ప్రారంభం



బీర్కూర్ విఠలేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

బీర్కూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జామున వీ గంటలకు మహిళలు అధిక సంఖ్యలో విఠలేశ్వర ఆలయానికి తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని కాకడ హారతి పూజలు చేశారు. సహస్ర విష్ణు పారాయణం చేశారు. ఈ కార్యక్రమాలు కార్తీక మాసం ముగిసే వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్ర పౌర సరఫరా కమిషనర్‌ను కలిసిన రైస్ మిల్లర్లు



రాష్ట్ర పౌరసరఫరాలు, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బీర్కూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పౌరసరపరాలు, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను శుక్రవారం కామారెడ్డి జిల్లా రా రైస్ మిల్లర్లు కలిశారు. రా రైస్ మిల్లర్ల సమస్యలు ఆయనకు వివరించారు. అనంతరం రైస్ మిల్లర్లు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రైస్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రారైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గణపతి రెడ్డి, కార్యదర్శి వీరేశం, కిష్టయ్య, కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణ, వివిధ జిల్లాల రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

లింగారెడ్డిపేట్ రోడ్డును పట్టించుకోరా?

- అడుగడుగునా గుంతలతో వేతలు
- ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు, వాహనదారులు
- మరమ్మతులు చేయించని అధికారులు



వర్షానికి రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఎల్లారెడ్డి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎలారెడ్డి మున్సిపాలిటీలోని 11వ వార్డు లింగారెడ్డిపేట్‌కు వెళ్లే తారు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా తయారైంది. దీంతో ఆ వార్డు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీటీ రోడ్డు లేచిపోయి ఏర్పడిన గుంతలతో వాహనదారుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. రోడ్డు బాగు చేయించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాథుడు లేదు. ఎల్లారెడ్డి కళ్యాణి రహదారి నుంచి లింగారెడ్డిపేట్‌లోకి వెళ్లడానికి సుమారు కిలోమీటర్ ఉన్న బీటీ రోడ్డుపై వెళ్లేవారు నిత్యం నరకం చూస్తున్నారు. ద్విచక్ర వాహనదారులైతే మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ప్రయాణం చేయాలంటే ఇక్కడ ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతుల గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. సుమారు 15 ఏళ్ల క్రితం తారు బీటీ రోడ్డు వేయగా ప్రస్తుతం అది పాడయింది. ఈ గుంతల రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. లింగారెడ్డిపేట్ నుంచి నిత్యం ఎల్లారెడ్డి పట్టణానికి వివిధ గ్రామాలకు వెళ్తున్న వారికి కష్టాలు తప్పడం లేదు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని గ్రామస్థులు చెబుతున్నారు.

అమృత్ పైప్ లైన్‌తో అస్తవ్యస్తంగా మారిన రోడ్డు

ఇటీవల అమృత్ 2.0 పథకం కొరకు రోడ్డు పక్కన పైప్ లైన్ కోసం జేసీబీతో తవ్వి పైప్ లైన్ వేసి సరిగ్గా మట్టి పూడ్చి మరికొంత గుంతల మయంగా మారింది. రోడ్డు బాగా లేకపోవడంతో స్కూల్ బస్సులు, ఆటోలు ట్రాక్టర్లు సైతం చాలా సందర్భాల్లో గుంతలలో దిగి మొరాయించాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నాయకులు స్పందించి రోడ్డు నూతన రోడ్డు నిర్మించి కాలనీవాసుల ఇబ్బందులు తీర్చాలని లింగారెడ్డిపేట్ వార్డు ప్రజలు కోరుతున్నారు.

● రోడ్డుపై ప్రయాణం భయంగా ఉంది

గుంతల రోడ్లపై ప్రయాణించాలంటే భయంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని నిత్యం లింగారెడ్డిపేట్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒక్కసారైనా గుంతలు పూడ్చిన పాపాన పోలేదు. ఈ రోడ్డుతో పాటు ఎల్లారెడ్డి పట్టణం వరకు వెళ్లే రోడ్డు కూడా ఇబ్బందిగా ఉంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజల కష్టాలు తీర్చాలి.

- బాలయ్య, లింగారెడ్డి పేట్

● రహదారిని అధికారులు బాగు చేయించాలి

రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణించేందుకు వీలు లేకుండా ఉంది. పాడైన రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు రోడ్డు బాగు చేస్తారని ఎన్నో రోజులు ఎదురు చూస్తున్నాం. అధికారులు ఇప్పటికైనా లింగారెడ్డిపెట్ ప్రజల ఇబ్బందులను తీర్చాలి.

- లింగం, లింగారెడ్డి పేట్

సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



మద్నూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు, రైతులు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మద్నూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో ప్రభుత్వ సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు తెప్ప తుకారాం ఆధ్వర్యంలో తహసీల్దార్ ముజీబ్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఉమ్మడి మద్నూర్ మండల రైతులు బీజేపీ నాయకులు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి మద్దతు ధర ప్రకటించిందని, ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదు కోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తుందని దీంతో రైతులు నష్ట పోతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకున్నట్లు అవుతుందని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు హనుమాండ్లు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పండిత్ రావు పట్టేరెక్టర్ బాలకిషన్ నాయకులు కృష్ణ పటేల్, రైతులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: ఖరీఫ్ సీజన్‌లో ఆరుతడి పంట కింద సాగు చేసిన సోయా పంట ప్రస్తుతం చేతికి వచ్చిందని ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మండల భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ అనిల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల భారత కిసాన్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ భారీ వర్షాలకు సోయా పంట ఆశించినంత మేర దిగుబడి రాలేదని, వచ్చిన సోయాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీంతో పాటుగానే అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని విన్నవించారు. అంతేగాక కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ పట్టణ అధ్యక్షుడు కుమార్ సింగ్, మండల కార్యదర్శి బోడి రాజు, సభ్యులు దేవి సింగ్, జైత్రాం, తానాజీ, జ్యోషి కృష్ణ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న వాటర్‌ట్యాంకును తొలగించాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బాన్సువాడటౌన్ , అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంగమేశ్వరకాలనీ చౌరస్తా వద్ద శిథిలావస్థలో ఉన్న వాటర్‌ట్యాంకును తొలగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వాటర్‌ట్యాంకు ఏ సమయం లోనైనా కూలిపోయే ప్రమాదం ఉందని , అధికారులు స్పందించి ఆ ట్యాంకును తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి , ప్రధాన కార్యదర్శి ఉమేశ్ , ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు , సాయికిరణ్ , నాగరాజు తదితరులున్నారు.

సమాచార హక్కు వ్యవస్థను బలోపేతం చేయాలి

● రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి



ఇందల్వాయి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు వ్యవస్థను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో పాలకులు ప్రవేశపెట్టారని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి అన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో సమాచార హక్కు 2025 పై అవగాహన సదస్సును సమాచార హక్కు సహాయ అధికారి డాక్టర్ నీలిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ హాజరై మాట్లాడుతూ ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతోనే వ్యవస్థలు ప్రగతి పూర్వకంగా ముందుకు పోతాయని అన్నారు. ఏ సమాచారమైతే పౌర సమాజానికి ఉపయోగపడుతుందో ఆ సమాచారాన్ని పారదర్శకంగా పౌరులకు అందించాలన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలన్నారు. లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రసన్నరాణి మాట్లాడుతూ సమాచారం అడగడం పౌరుల ప్రధాన హక్కుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని, ఫైనాన్షియల్ సమాచారాన్ని దేశభద్రతకు సంబంధించిన సమాచారాన్ని, రాజకీయ పార్టీలకు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్స్ సమాచారం పౌర సమాజానికి ఇవ్వరాదని చట్టంలో పొందుపరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, కంట్రోలర్ సంపత్‌కుమార్, యుజిసి సెల్ డైరెక్టర్ ఆంజనేయులు, సమాచార కేంద్రం సిబ్బంది, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుడు సందీప్‌కు డాక్టరేట్



సందీప్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న రిజిస్ట్రార్

ఇందల్వాయి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో అప్లైడ్ స్టాటిస్టిక్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్టు) బి.సందీప్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి స్టాటిస్టికల్ మోడలింగ్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ డాటా అనే అంశంపై పీహెచ్‌డీ డిగ్రీ పొందారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, విభాగాధిపతి, పరీక్షల నియంత్రణ అధికారి సంపత్‌కుమార్, పలువురు అధ్యాపకులు సందీప్‌ను అభినందించారు.

క్రీడాకారులు రాణించడం అభినందనీయం

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు అవసరమైన క్రీడా మైదానాలు లేకపోయినప్పటికీ తమ ప్రతిభవల్ల, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జిల్లా క్రీడాకారుల గొప్పతనమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. తైక్వాండో టోర్నమెంట్ క్రీడల మూడు రోజుల క్రీడలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ గ్రామీణస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీస్తుంటే రాష్ట్రంలో మాత్రం గత ప్రభుత్వం క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎలాంటి క్రీడా మైదానాలు లేకపోయినప్పటికీ అర్బన్ నియోజకవర్గంలోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటడం గొప్ప విషయం అన్నారు. క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని గతంలో కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించినప్పటికీ ప్రభుత్వాలు కేటాయించకపోవడం దారుణమన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశంలో జిల్లాలో క్రీడామైదానం ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ నాగమణి, జిల్లా క్రీడల శాఖ అధికారి పవన్, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ఫిజికల్ డైరెక్టర్లు విద్యాసాగర్ రెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దకొడప్‌గల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఉన్నత పాఠశాల ఆవరణలో పిట్లం, పెద్ద కొడప్‌గల్, నిజాంసాగర్ మండలాలకు చెందిన వివిధ పాఠశాల విద్యార్థులకు జోనల్ స్థాయి పోటీలను నిర్వహించి ఇందులో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పీడీ ధర్మేందర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకేంద్రంలో ఈ నెల 13న నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీలకు బాలబాలికలు అండర్ 14, అండర్ 17 పోటీలకు గాను 48 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయులు నాగ్‌నాథ్, పీఈటీలు సత్యం, సంజీవులు, సంతోష్ రెడ్డి, సాయిలు, ప్రియాంక, అన్నపూర్ణ, లాల్‌సింగ్, శాంతి, రాజు, పద్మశ్రీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

● ట్రాన్స్‌కో ఏఈ గోపికృష్ణ

మద్నూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ గోపికృష్ణ తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంతో పాటుతో హండె కేలూర్, సలాబత్పూర్, చిన్న శక్కర్గ, పెద్ద శక్కర్గ, గోజేగావ్, సోనాల, తడి హిప్పర్గ గ్రామాల పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వెల్లడించారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని గోపికృష్ణ విజ్ఞప్తి చేశారు.

వెల్లుట్లలో తాగునీటి సమస్య

● పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



వెల్లట్లలో బోర్ స్టార్టర్ బిగించుకుంటున్న గ్రామస్థులు

ఎల్లారెడ్డి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లుట్ల గ్రామంలో మీది గల్లిలో 15 రోజుల క్రితం బోరు మోటారు పనిచేయకపోవడం వల్ల తాగు నీటి సమస్య ఏర్పడిందని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి విన్న వించి న పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు సొంత డబ్బులు జమ చేసుకొని బోరు మోటారుకు కొత్త స్టాటర్ బిగించుకొని గల్లీకి నీటి సమస్యను తీర్చుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉందని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడం పారి శుధ్యం అస్తవ్యస్తంగా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

అర్థశాస్త్ర విభాగాధిపతిగా డాక్టర్ ఎన్.స్వప్న



నియామకపత్రం అందుకుంటున్న స్వప్న

ఇందల్వాయి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం అర్థశాస్త్రం విభాగాధిపతిగా డాక్టర్ ఎన్.స్వప్నను నియమిస్తూ వైస్‌చాన్స్‌లర్ యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ యాదగిరి శుక్రవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఎన్.స్వప్న అర్థశాస్త్ర విభాగంలో 12 సంవత్సరాల బోధన పరిశోధన అనుభవం కలిగి అనేక అడ్మినిస్ట్రేటివ్ అకాడమిక్ పదవులు సమర్థవంతంగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందారు. ప్రస్తుతం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్‌గా కొనసాగుతున్నారు.

దాశరథి స్మృతి కేంద్రాన్ని దర్శించిన విద్యార్థులు



దాశరథి స్మృతిని సందర్శిస్తున్న విద్యార్థులు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): దాశరథి స్మృతి కేంద్రాన్ని సారంగపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్య ప్రజాకవి సూర్యచంద్రులు తారలు ఉన్నంతవరకు తెలంగాణ ప్రజల గుండెల్లో తెలుగు సాహిత్య కేంద్రాల్లో నెలవై ఉంటాడని ప్రముఖ కవి సారంగపూర్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ అన్నారు. దాశరథి స్మృతి కేంద్రం ఖిల్లా జైలు అని వివరించారు. తెలంగాణ కోటి రతనాల వీణ అనే నినాదం ఆవిర్భవించిన నేపథ్యాన్ని తెలియజేశారు. విద్యార్థులు దాశరథి రాసిన పద్యాలను వినిపించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సుంకరి గంగాధర్, శ్రీలత, సుజాత పాల్గొన్నారు.

నేనే రాజు.. నేనే మంత్రి

(5వ పేజీ తరువాయి)

దీంతో చాలాకాలంగా వైస్‌చైర్మన్, డైరెక్టర్లు లోలోన నలిగిపోతున్నారు.

ఫ్యామిలీ ప్యాక్..

మార్కెట్ కమిటీలో తన కుటుంబ సభ్యులను నియమించుకోవడంతో పాటు కీలక నేతకు చెందిన అల్లుడు, కొడుకు నిత్యం మార్కెట్ కమిటీ వ్యవహారాలలో తలదూర్చడం వివాదాస్పదమవుతోంది. మార్కెట్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో నగరానికి చెందిన ఓ డైరెక్టర్ తమకు తెలియకుండా పనులు ఎందుకు చేస్తున్నాడని ప్రశ్నించగా అన్ని మీకు చెప్పాల్సిన అవసరం లేదని అందరిముందే అనడంతో డైరెక్టర్లంతా ఏకమై పార్టీకి చెందిన ముఖ్యనేతల వద్దకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రతీరోజు వారిద్దరు మార్కెట్ కమిటీకి వచ్చి ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కీలకనేతకు చెందిన అల్లుడిని ఏకంగా మార్కెట్ కమిటీలో డైలీ వేజర్ కింద నియమించి నెలకు రూ.13వేలు చెల్లిస్తుండటం ఇటీవల అతనికి గాంధీ గంజ్ వ్యవహారాలు అప్పగించడం వివాదాస్పదమయింది. ఇటీవల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వ్యవహారంలో కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేసిన వ్యవహారం బయటకు రావడంతో మిగతా డైరెక్టర్లు అవాక్కయ్యారు.

చాంబర్ మరమ్మతులు చూసి నేతల అవాక్కు

నిజామాబాద్ మార్కెట్ కమిటీకి బీఆర్‌ఎస్ హయాంలో మధ్యలోనే చైర్మన్ రాజీనామా చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గతేడాది సెప్టెంబరు 21న 14మందితో పాలకవర్గం ఏర్పాటుచేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. 2024 అక్టోబరు 3న పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసింది. ప్రమాణస్వీకారానికి హాజరైన కాంగ్రెస్ ముఖ్యనేతలు చైర్మన్ చాంబర్‌ను చూసి ముక్కున వేలేసుకున్నారు. సెప్టెంబరు 21న ఉత్తర్వులు రాగా అక్టోబరు 3న ప్రమాణస్వీకారం నాటికి చాంబర్ పూర్తికావడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైర్మన్‌గా ఆర్డర్ రాకముందే కీలకనేత తన చాంబర్‌ను సొంత మనుషులతో మరమ్మతులు చేయించడం ప్రమాణస్వీకారానికి వచ్చిన నేతలు ఆశ్చర్యపోయేలా చేసింది. గతంలోని చాంబర్ బాగున్నప్పటికీ కీలక నేత తన హంగు ఆర్భాటాలతో ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో రూ.10లక్షల వ్యయంతో మరమ్మతులు చేశారు. కీలకనేత కాంట్రాక్టరే కావడంతో ఆయననే మరమ్మతుల పనులు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. చిన్నసైజు కలిగిన చాంబర్‌కు రూ.10లక్షలు ప్రజాధనం వెచ్చించి మరమ్మతులు చేయడంపై విమర్శలు వస్తున్నాయి. దీనికి సంబంధించి బిల్లులు 90 శాతం మంజూరైనట్లు సమాచారం.

రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం

(5వ పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నిరసనలు చేస్తారన్న సమాచారంతో పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, సత్యప్రకాశ్, కొయ్యాడ శంకర్‌ను ముందస్తుగా అదుపులోకి తీసుకుని 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరితో పాటు మరికొంత మంది బీసీ సంఘ నాయకులను వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. బీసీ ద్రోహులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తారని ముందస్తు అరెస్టులు చేయడం సరైందికాదన్నారు.

మద్యం దుకాణాలకు 115 దరఖాస్తులు

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలకు దరఖాస్తులు మందకొడిగానే సాగుతున్నాయి. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై 14 రోజులు అవుతున్నా ఇప్పటికీ కేవలం 115 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. చాలన్లు తీసుకువెళ్తున్న దరఖాస్తులు మాత్రం ఎక్కువ మొత్తంలో నమోదు కావడం లేదు. గురువారం వరకు 102 షాపులకు 115 దరఖాస్తులు నమోదు అయ్యాయి. నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 36 షాపులకు 44, బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 18 షాపులకు 15 దరఖాస్తులు, ఆర్మూర్ 25 మద్యం షాపులకు 17, భీంగల్ 12 షాపులకు 16, మోర్తాడ్ స్టేషన్ పరిధిలో 11 షాపులకు 13 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి తెలిపారు. రెండవ శనివారం కూడా మద్యం టెండర్లు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దుబాయ్ ఎయిర్‌పోర్టులో.. నగర వాసి ఆపస్మారకస్థితి

(5వ పేజీ తరువాయి)

బేగం, సోదరుడు చోటు హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణి వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఎమిగ్రెంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సురేంద్రనాథ్ మార్గదర్శకత్వం వహించారు. దుబాయ్‌లోని నిజామాబాద్ వాసులు నయీమ్, కొట్టాల సత్యం నారాగౌడ్‌లు సయ్యద్ బాబా బాగోగులు చూసుకుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

నాలుగు రోజులు ఆచూకీ లేక ఆందోళన

ఈనెల 3న ముంబయి నుంచి 'ఫ్లై దుబాయ్' విమానంలో దుబాయ్ చేరుకున్న సయ్యద్ బాబా, తొమ్మిది గంటల విరామం తర్వాత అభా నగరానికి వెళ్లాల్సి ఉండగా సాయంత్రం 4 గంటలకు విమానం ఎక్కలేదు. అనంతరం ఆయన మొబైల్ స్విచ్ ఆఫ్ కావడంతో నాలుగు రోజులపాటు ఆచూకీ తెలియక కుటుంబం ఆందోళనకు గురైంది. తదుపరి 7న కుటుంబ సభ్యులు సీఎం ప్రవాసీ ప్రజావాణికి ఫిర్యాదు చేయగా, ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, ప్రవాసీ ప్రజావాణి బృందం తక్షణమే స్పందించి 'ఫ్లై దుబాయ్' సంస్థతో సంప్రదింపులు జరిపారు. అనంతరం సయ్యద్ బాబా దుబాయ్ రషీద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్టు నిర్ధారించారు.

స.హ చట్టంపై అవగాహన

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం 2025 వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం గురించి, దాన్ని ప్రాధాన్యత గురించి నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్‌రావు వివరించారు. చట్టంపైన ఉద్యోగులందరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రభాకర్, శామ్యూల్, సీనియర్ సహాయకులు శ్రీలత, శ్రీలేఖ ఉన్నారు.

సినిమా గైడ్

దేవి : శశివదనే (11.15, 6.15)
: కానిస్టేబుల్ (2.15, 9.15)
విజయ్ : కాంతారా చాప్టర్-1 (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : ఏఆర్ఐ (11.15, 6.15)
: ట్రాన్ ఏరిస్ (2.15, 9.15)
లలితామహల్ : ఓజి (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : ఓజి (తెలుగు) (1.30, 7.30, 10.30)
స్క్రీన్-2 : కానిస్టేబుల్ (11.00, 7.30)
: ట్రాన్ ఏరిస్ (ఇంగ్లీష్) (4.40)
: కాంతారా చాప్టర్-1 (10.20)
స్క్రీన్-3 : కాంతారా చాప్టర్-1 (1.10, 4.25, 7.40)
: ట్రాన్ ఏరిస్ (ఇంగ్లీష్ (10.40)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : ట్రాన్ ఏరిస్ (తెలుగు) (10.05)
: కాంతారా చాప్టర్-1 (12.45, 4.10, 7.35, 11.00)
స్క్రీన్-2 : కాంతారా చాప్టర్-1 (10.40, 2.05)
: ట్రాన్ ఏరిస్ (తెలుగు) (5.30)
: ట్రాన్ ఏరిస్ (ఇంగ్లీష్) (8.10, 10.50)
స్క్రీన్-3 : బల్తీ (11.00) : కానిస్టేబుల్ (2.10)
: ఏఆర్ఐ (4.45) : ఓజీ (7.25)
: సన్నీ సంస్కారికి తులసీకుమారి (హిందీ) (10.35)
స్క్రీన్-4 : ఆన్ ది రోడ్ (10.30) : సన్నీ సంస్కారికి తులసీకుమారి (హిందీ) (12.55) : ఓజీ (3.55, 10.35) : కాంతారా చాప్టర్-1 (7.10)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,26,200	రూ.1,16,000	రూ.1700

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285



మానసిక ఆరోగ్యంపై అపోహలు వీడాలి

నిజామాబాద్ లీగల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో చాలా అపోహలు ఉన్నాయని, వాటిని వీడి చికిత్స పొందితే మేలు జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికారసంస్థ సమావేశ మందిరంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్యదినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయభాస్కర్ రావు హాజరై ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో సెల్‌ఫోన్ అనేది అందరికీ సమస్యగా మారిందని, అందులో నెగిటివ్ కంటెంట్ చూస్తే మెదడు నెగిటివ్‌గా, పాజిటివ్ కంటెంట్ చూస్తే పాజిటివ్‌గా మారుతుందని ఆయన చెప్పారు ముఖ్యంగా పిల్లలలో సెల్‌ఫోన్ ప్రభావం అధికంగా ఉందని వారికి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని, తల్లిదండ్రులు వారి సమస్య ప్రారంభ దశలోనే డాక్టర్లకు చూయించి చికిత్స అందించాలన్నారు. అతిథిగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యం అనేది నేటి సమాజంలో అందరికీ అవసరమే అన్నారు. మానసిక సమస్య చిన్నగా ఉన్నప్పుడే దాన్ని అశ్రద్ధ చేయకుండా నిపుణుల సహాయాన్ని తీసకోవాలన్నారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, డిచ్‌పల్లి సీడీపీవో జ్యోతి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, అడ్వకేట్ ఆశ నారాయణ, స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్‌రావ్

నగర అభివృద్ధికి సహకరించాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నగర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్త కోరారు. శుక్రవారం నగరానికి వచ్చిన సీఎంకు ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. నగరంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని తెలిపారు. డబుల్ బెడ్‌రూంలకు మరమ్మతులకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు కేటాయించి ఆధునిక వైద్యం దిశగా అడుగులు వేసేలా చూడాలన్నారు. రెండేళ్లవుతున్నా నియోజకవర్గ అభివృద్ధి నిధులు విడుదల కాలేదని, త్వరితగతిన నిధులను విడుదల చేయాలన్నారు. మున్సిపల్ పార్క్‌లను అభివృద్ధి చేసేలా, బస్టాండ్‌ను ఆధునీకరించేలా కృషి చేయాలని కోరారు.


సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

కొనుగోలుకేంద్రాలతో దళారులకు చెక్

ధర్పల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాలతో దళారులకు చెక్ పెడుతుందని రెవెన్యూ అధికారి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హోన్నాజిపేటలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389లు, బీగ్రేడ్ ధాన్యానికి రూ.2369 అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించాలన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జనార్ధన్, సీఈవో గంగనర్సయ్య, శ్రీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఐ రాజేశ్వర్

శరీర బరువు పెరుగుదల.. అనారోగ్యానికి అలారమ్

జిల్లాలో పెరుగుతున్న బాధితులు | అప్రమత్తతే మేలు | నేడు ప్రపంచ ఊబకాయ దినం

నిజామాబాద్‌లో ఉబకాయం కేసులు పెరుగుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో ప్రతి 10 మందిలో ముగ్గురు వయోజనులు అధిక బరువుతో ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. పిల్లల్లోనూ ఫాస్ట్‌ఫుడ్, స్క్రీన్ టైమ్ పెరగడంతో చైల్డ్ ఒబేసిటీ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. జంక్ ఫుడ్, వ్యాయామ లేమి ప్రధాన కారణాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మధ్యాహ్నం తర్వాత బజార్లలో, బేకరీల వద్ద పిల్లలు ఎక్కువగా జంక్ ఫుడ్, కూల్‌డ్రింక్స్ తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పెరుగుతున్నాయి. స్కూల్ నుంచి వచ్చిన తర్వాత బయట ఆడటానికి బదులు మొబైల్ గేమ్స్, టీవీ ముందు గడపడం వల్ల ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోతోంది. నిజామాబాద్‌లోని ఫిట్నెస్ సెంటర్లు, యోగా కేంద్రాలు ఈ దినోత్సవం సందర్భంగా ఉచిత బాడీ మాస్ ఇండెక్స్ పరీక్షలు, అవగాహన క్యాంపులు నిర్వహిస్తున్నాయి. ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు ప్రతీ నెల ఒకసారి తమ బరువును కొలిచి పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు. ముగింపు ఉబకాయం నెమ్మదిగా మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఆహార నియంత్రణ, నిత్య వ్యాయామం, సానుకూల ఆలోచన ఇవే ఆరోగ్యకర జీవనానికి మూడు మూలస్తంభాలు. బరువు తగ్గించడం కాదు ఆరోగ్యాన్ని పెంపొందించడం ముఖ్యం అనే సందేశంతో ఈ ఉబకాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం.

శరీరం బరువు పెరుగుదల ఆరోగ్యానికి అలారమ్ లాగా హెచ్చరిక చేస్తుంది. నేటి జీవనశైలిలో శారీరక చలనం తగ్గడం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, ఒత్తిడి ఇవన్నీ కలసి ఉబకాయం అనే మౌన వ్యాధికి దారితీస్తున్నాయి. ప్రతి సంవత్సరం అక్టోబరు 11న జరుపుకొనే ఉబకాయ దినోత్సవం మన శరీరంలో అదనపు కొవ్వు వల్ల కలిగే అనారోగ్యాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించింది.
- ఇందూరు

అనేక వ్యాధులకు మూలం



ఉబకాయం అనేది కేవలం బరువు పెరగడం కాదు ఇది డయాబెటిస్, హైబీపీ, హార్ట్‌ప్రాబ్లమ్స్ వంటి అనేక జీవనశైలీ వ్యాధులకు మూలం. రోజుకు కనీసం 30 నిమిషాల ఫిజికల్ యాక్టివిటీ, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవడం, జంక్ ఫుడ్‌ను తగ్గించడం ద్వారా 60 శాతం వరకు ఉబకాయాన్ని నివారించవచ్చు. ముఖ్యంగా పిల్లల వద్ద నుంచి స్మార్ట్ ఫోన్, స్క్రీన్ సమయాన్ని తగ్గించడం చాలా అవసరం. **- డాక్టర్ అభినవ్, ఫిజీషియన్**

కొనసాగుతున్న నీటి విడుదల

మెండోర, అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి వరద గేట్ల ద్వారా గోదావరిలోకి నీటి విడుదల కొనసాగుతుందని ప్రాజెక్టు ఎస్ఈ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎగువ, పరిసర ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి 75వేల 394 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుందని, దీంతో 21 వరద గేట్ల ద్వారా 65 వేల 604 క్యూసెక్కుల వరద గోదావరిలోకి వదులుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ ద్వారా 4000 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 4000 క్యూసెక్కులు, సరస్వతి కాలువ ద్వారా 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువ ద్వారా 200 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 709 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1090 అడుగుల 80 టీఎంసీల నీటి నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.


ఎస్సారెస్పీ గేట్ల ద్వారా గోదావరిలోకి విడుదలవుతున్న వరద

కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిరికొండ, అక్టోబరు10 (ఆంధ్రజ్యోతి): తూంపల్లి సహకార సంఘంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రాములునాయక్ శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2389, బీగ్రేడ్ ధాన్యానికి రూ.2369 చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని రాములు నాయక్ కోరారు. ప్రభుత్వం రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు నడిపిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్లు పెద్ద లక్ష్మణ్, భీమయ్య, రూప్‌సింగ్, రమేష్ పాల్గొన్నారు.

ఆలయానికి సౌండ్ సిస్టం వితరణ

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి):నగరంలోని గాజుల్‌పేట్ చిలుకల చిన్నమ్మ ఆలయానికి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్ సౌండ్ సిస్టమ్ అందజేశారు. చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన ఆలయాన్ని విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఆధునీకరించారు. ఇటీవల విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టారు. ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించడం భక్తి పాటల కోసం సౌండ్ సిస్టమ్‌ను తన సొంత ఖర్చులతో శేఖర్ కొనుగోలు చేసి అందజేశారు. ప్రతినిధులు ఆలయ కమిటీ సమక్షంలో యాంప్లిఫైర్, రెండు యూనిట్ల ఇతర పరికరాలను అందజేశారు. ప్రవీణ్, రాజ్‌కుమార్, గంగాప్రసాద్, బాలకిషన్, లింబాద్రి, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర టౌన్-1, టౌన్-2 ఏడీలు చంద్రశేఖర్, ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గంగాస్థాన్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వినాయక్‌నగర్, ఆర్యనగర్, మిర్చికంపౌండ్, అర్సపల్లి ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు మాలల విస్తృతస్థాయి సమావేశం

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మాలల విస్తృతస్థాయి సమావేశాన్ని ఈనెల 12వ తేదీన నిర్వహి స్తున్నట్లు జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు దేవిదాస్, ఉమ్మడి జిల్లాల టీమ్ కన్వీనర్ అలుక కిషన్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని మాల ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని శ్రీరామ గార్డెన్‌లో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ కేటాయింపు, అడెక్వెన్సీపై సుదీర్ఘంగా చర్చిస్తూ అన్యాయాన్ని ఎదుర్కోవడానికి, వర్గీకరణ రద్దు చేయడానికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా విద్యా ఉద్యోగాల్లో, ఉద్యోగ పదోన్నతిలో తీవ్ర అన్యాయం జరుగు తోందని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యో గులు, విశ్రాంత ఉద్యోగులు, మాల కులానికి చెందిన అందరూ సమావేశానికి హాజరై ఈ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఉదయ్‌కుమార్, సుశీల్‌కుమార్, చంద్రకాంత్, గంగాధర్, నాగరావ్, దయానంద్, సోన్‌కాంబ్లే, మోహన్, సాయిలు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దేవిదాస్

హస్తానికి జవసత్వాలు

(5వ పేజీ తరువాయి)

పర్యటించనున్నారు. జిల్లా, నగర అధ్యక్ష పదవి కోసం పోటీ పడే వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు.

నూతన అధ్యక్షులతో పాటు కార్యవర్గం ....

జిల్లా కాంగ్రెస్ కమిటీకి ప్రస్తుతం రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయనను ఏడాది క్రితం రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్‌గా నియమించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా కేశవేణు ప్రస్తుతం ఉండగా ఆయన గతేడాది నుడా చైర్మన్‌గా నియమితులయ్యారు. వీరు ఇరువురు అటు పార్టీ పదవులతో పాటు ప్రభుత్వ పదవులలో కొనసాగుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన మహేష్‌కుమార్‌గౌడ్ నియామకమై ఇటీవలే ఏడాది పూర్తయినప్పటికీ ఇంకా నూతన డీసీసీ, సీసీసీ అధ్యక్షుల నియామకం జరగలేదు. జిల్లా వ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్‌తో పాటు నిజామాబాద్ అర్బన్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్ష, పదవి కోసం చాలా మంది నాయకులు ఎదురుచూస్తున్నారు. టీపీసీసీ కార్యవర్గంలోనూ జిల్లా నాయకులకు పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు. ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షుల నియామకం చేసినప్పటికీ జిల్లాకు చెందిన నాయకులకు టీపీసీసీ కార్యవర్గంలో చోటు దక్కకపోవడంతో వారంతా నిరాశతో ఉన్నారు. ఇంకా టీపీసీసీ కార్యదర్శులు, ఇతర పోస్టుల నియామకం జరగకపోవడంతో జిల్లా కాంగ్రెస్ కమిటీలో లేదా రాష్ట్ర కమిటీలో చోటు దక్కుతుందనే ఆశలో ఉన్నారు.

రేసులో సీనియర్ నాయకులు...

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి పోస్టుకు ప్రాధాన్యం ఉండటంతో ఆ పోస్టును దక్కించుకునేందుకు సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో బలంగా ఉన్న బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులను దీటుగా ఎదుర్కొని పార్టీని గెలుపు బాటలో నడిపించే నాయకుడి కోసం పార్టీ అధిష్ఠానం దృష్టి సారించింది. టీపీసీసీ డెలిగేట్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు సన్నిహితంగా ఉండే బాడ్సికి చెందిన శేఖర్‌గౌడ్ ప్రధానంగా డీసీసీ అధ్యక్షుడు రేసులో ఉన్నాడు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రూరల్‌కు చెందిన కాటిపల్లి నగేష్‌రెడ్డి రేసులో ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్‌రెడ్డి, బాస వేణుగోపాల్ యాదవ్, ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్ సైతం ప్రయత్నాలు చేస్తున్నారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి కోసం సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్, కొండప శరత్, రామర్తి గోపి, బొబ్బిలి రామకృష్ణ పోటీలో ఉన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవితో సరిసమానంగా ఉండే నగర కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి పోటీ అధికంగానే ఉంది. జిల్లాకు చెందిన మహేష్‌కుమార్‌గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా ఉండటంతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఆయనే నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి.

పాలనలో పరుగులు

(5వ పేజీ తరువాయి)

మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. నిజామాబాద్‌లో ఇప్పటికే మెడికల్ కాలేజ్ ఉన్నా, కామారెడ్డిలో కొత్త మెడికల్ కాలేజ్ స్థాపనతో ఉత్తర తెలంగాణలో వైద్యసేవలకు విస్తరణ లభించింది. పాఠశాలల పునర్వ్యవస్థీకరణతో గ్రామీణ విద్యా వసతులు మెరుగయ్యాయి. జిల్లా విభజన తరువాత రెండు ప్రధాన పట్టణాలు నిజామాబాద్, కామారెడ్డి రవాణా, వ్యాపార కేంద్రాలుగా ఎదిగాయి. హైదరాబాద్, నిజామాబాద్, నాందేడ్ రహదారి అభివృద్ధి నాలుగు లైన్ల ప్రాజెక్టులు పూర్తికావడంతో రవాణా సౌకర్యాలు గణనీయంగా పెరిగాయి. పరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు జిల్లాకు చేరువయ్యాయి.

సమస్యలూ ఉన్నాయి..

కొత్త జిల్లాల ఏర్పాటుతో కొన్ని సరిహద్దు గ్రామాలపై వివాదాలు తలెత్తాయి. అధికార విభజన, ఫైళ్ల బదిలీ వంటి పరిపాలనా ఇబ్బందులు కొంతకాలం కొనసాగాయి. అయినా కూడా, కాలక్రమేణా అన్ని వ్యవస్థలు సవ్యంగా పనిచేయడం ప్రారంభించాయి.

కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి


సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణ్‌రెడ్డి

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణ్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంకు కలెక్టరేట్ వద్ద రమణ్‌రెడ్డి, ఇతర ఉద్యోగుల సంఘం నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ఆరోగ్య భద్రత ఏ విధంగా అమలు చేస్తే ప్రభుత్వానికి అదనపు భారం లేకుండా కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా నగదు రహిత ఆరోగ్య భద్రత అందించవచ్చో వివరిస్తూ ఒక ఫైల్‌ను అందజేశారు. ప్రస్తుతం ఉన్న ఈహెచ్ఎస్ స్థానంలో ఉద్యోగులకు మరింత సమగ్రమైన స్థిర మైన ఆరోగ్యబీమా పథకాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయనతో పాటు అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి ప్రశాంత్, ప్రభు, సంతోష్, తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి

సుభాష్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఉద్యోగుల సమస్యలను విన్నవించారు. సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోలశ్రీనివాస్, రెవెన్యూ పోరం జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, టీఎన్‌జీవో, రెవెన్యూ సంఘం నాయకులు శ్రీనివాస్‌రావు, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఇందిర, త్రివేణి, విజయలక్ష్మి, సునీల్, స్వామి, మారుతి, శశికాంత్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.